# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023

NIRMAL

పేజీలు : 12
PAGES




శైలపుత్రి అవతారంలో అమ్మవారు



బాసర : చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయిస్తున్న భక్తులు

## దేవీ నమోస్తుతే

- బాసరలో శరన్నవరాత్రులు షురూ..
- శైలపుత్రి అవతారంలో అమ్మవారు..
- నేడు బ్రహ్మపుత్రిగా దర్శనం..

..2లో



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫామ్స్ అందుకుంటున్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్), జోగు రామన్న (ఆదిలాబాద్), విఠల్ రెడ్డి (ముథోల్), భూక్యా జాన్సన్ నాయక్(ఖానాపూర్), జాదవ్ అనిల్ కుమార్(బోథ్)

# బీ-ఫామ్స్ జోష్

- ఉమ్మడి జిల్లాలో పది మందికి అందజేసిన సీఎం కేసీఆర్
- ఒక్కో అభ్యర్థికి రెండేసి చొప్పున బీఆర్ఎస్ బీ-ఫామ్స్

**బీఆర్ఎస్ పార్టీ తరఫున** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు ఆదివారం సీఎం కేసీఆర్ బీ-ఫామ్స్ అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది మందికి ఇచ్చారు. ఒక్కొక్కరికి రెండు బీ-ఫామ్స్‌తోపాటు, రూ.40 లక్షల విలువ గల చెక్కులు అందించారు. తెలంగాణ భవన్‌లో బీ-ఫామ్స్ ఇచ్చిన అనంతరం కేసీఆర్ మాట్లాడారు. బీ-ఫామ్స్ నింపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సందేహాల నివృత్తికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులు నిత్యం ప్రజల్లోనే ఉండాలని, ప్రతి చిన్న కార్యకర్తతో మాట్లాడే ప్రయత్నం చేయాలని సూచించారు. ఎవరికైతే అవకాశం రాలేదో వారు తొందరపడాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా సెలెక్ట్ అవ్వడమే ఫైనల్ కాదని, రానున్న రోజుల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో బీ-ఫామ్స్ అందుకున్న వారిలో.. ఇంద్రకరణ్‌రెడ్డి(నిర్మల్), బాల్క సుమన్ (చెన్నూర్), జోగు రామన్న (ఆదిలాబాద్), అనిల్ జాదవ్(బోథ్), విఠల్‌రెడ్డి(ముథోల్), జాన్సన్ నాయక్(ఖానాపూర్), దివాకర్‌రావు(మంచిర్యాల), దుర్గం చిన్నయ్య(బెల్లంపల్లి), కోవ లక్ష్మి(ఆసిఫాబాద్), కోనేరు కోనప్ప(సిర్పూర్(టీ) ఉన్నారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 15(నమస్తే తెలంగాణ)*

## శుభ పరిణామం..



సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా ఉంది. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం కింద ఇప్పటివరకు ఉన్న రూ.5 లక్షల పరిమితిని రూ.15 లక్షలకు పెంచుతామని ప్రకటించడం శుభపరిణామం. దీనివల్ల పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు మేలు జరుగుతది. ఇప్పటికే ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతున్నది. మౌలిక సదుపాయాలు కూడా చాలా వరకు బాగు పడ్డాయి. ఇటీవలే నిర్మల్‌లో మెడికల్ కాలేజీని ప్రారంభించుకోవడం గొప్ప విషయం. ఇక్కడి కాలేజీలో కూడా మౌలిక సదుపాయాలను కల్పించాలి.

*- డాక్టర్ రామకృష్ణ, ఐఎంఏ అధ్యక్షుడు, నిర్మల్*



ఎదులాపురం : నృత్యం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్



నిర్మల్ అర్బన్ : బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న అల్లోల గౌతం రెడ్డి




# మ్యానిఫెస్టో జోర్దార్

### సకల జనులకు ఆమోదయోగ్యంగా బీఆర్ఎస్ ప్రణాళిక

- కేసీఆర్ బీమా, పింఛన్లు, రైతుబంధు, ఆరోగ్యశ్రీ ఇన్స్యూరెన్స్ పెంపు
- అర్హులైన మహిళలకు గౌరవ భృతి.. మహిళా సంఘాలకు భవనాలు
- పేదలకు ఇండ్ల స్థలాలు, గిరిజనేతరులకు పోడు పట్టాలు
- ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీ
- ప్రకటనలపై సబ్బండవర్గాల హర్షాతిరేకాలు..

..4,5,8లో

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టో జోర్‌దార్‌గా ఉంది. జన రంజకంగా, సకల జనుల ఆమోదయోగ్యంగా రూపొందించారు. హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా అన్ని కులాలు, వర్గాలు, మతాలకు సమ ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతి పేద కుటుంబానికి మూడు నుంచి నాలుగు పథకాలతో లబ్ధి చేకూరేలా ప్రణాళిక తయారు చేశారు. అర్హులైన మహిళలకు గౌరవ భృతి, మహిళా సంఘాలకు భవనాలు, పేదలకు ఇండ్ల స్థలాలు, గిరిజనేతరులకు పోడు పట్టాలు, అసైన్డ్ భూములకు పట్టాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీ వంటి వాటితోపాటు చెప్పుకుంటూ పోతే అనేకం మేలు జరిగే పథకాలే ఉన్నాయి. అందరినీ దృష్టిలో ఉంచుకొని ఎవరికీ ఏం కావాలో తెలుసుకొని మ్యానిఫెస్టో తయారు చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా.. ప్రకటనలపై సబ్బండ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండగా.. బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నాయి.

*- ఆదిలాబాద్/నిర్మల్, అక్టోబర్ 15(నమస్తే తెలంగాణ)*